The first Telugu Biweekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౬-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

ఒక వారము తరువాత ప్రాతప్రతిక కోరిన యెడల వెలకు పరిమితి లేదు.

HYDERABAD, Dn.) THURSDAY 5-4-1934

సంపుటము ౮ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ చైత్ర బ॥ ౬ గురువారము ౧-౭-౧౩౪౩ఫ { సంచిక ౨౯

నిజాంరాష్ట్ర గ్రామ సమస్యలు

[illegible]

(3)

ఆరోగ్యము

[illegible]

నిజాంరాష్ట్ర ప్రశస్తి యను

[illegible] కవిత

([illegible])

([illegible] — 33)

[illegible]

జిల్లాల వార్తలు

పెంబర్తిలో స్ఫోటకోద్రేకము

(స్వకీయ విలేఖరి)

జాతర

కొలిపాక ౨౩-౮-౪౩:—

కొలిపాక పురమున సుప్రసిద్ధ జైన దేవళముగలదు. దక్షిణదేశమున ఇంతటి జైనాలయము లేదు. ఇందుగల పనితనము చూడదగినది. ప్రతిసంవత్సరము చైత్రశుద్ధపూర్ణిమకి జాతర జరుగును.

నిన్న అనగా ఆర్దిబెహెష్టు ౨౭ వ తేదిన జాతర జరిగెను. హైదరాబాదు, సికందరాబాదునుండి జైనభక్తులు, వర్తకశిఖామణులు, మోటారుల పైనను, రైలుపైనను వచ్చిరి. చుట్టుప్రక్కల గ్రామవాసులుకూడ వచ్చిరి. ఉదయం పూజ జరిగెను. సాయంత్రము ౪ గంటలకు రథోత్సవము జరిగెను. రథము యెదుట భజన జరుగుచుండెను. పోలీసువారి యేర్పాటు బాగుగానుండెను.

స్త్రీమరణము

పిడెంకి అను గ్రామములో మంచినీళ్ల బావిలో పిరుదుము ఒక ఉండిగేయువల మరణించెను. జనగామ తాజానుండి మొహరిరు పోలీసువచ్చి పంచనామాచేసి శవదహనమునకై అనుమతినొసగిరి.

అమ్మవారు

పెంబర్తిలో స్ఫోటకముచే చనిపోవుచున్నారు. ప్రతి గృహమున తగులుచున్నది. ఈపురము మహారాజా బహదూరు యిలాకాలో చేరినది. కంచు, ఇత్తడి సామానుకు ప్రసిద్ధికెక్కినది.

యిజారా గ్రామాదులలో మాఫీ

మ॥ కొండాపూర్, గొల్లపల్లి (తాలూకాయిల్లెందు జిల్లే వరంగల్) యిజారా గ్రామవాసులమగు రైతులము. నాయిజారేదారుగారు అనుగ్రహ గర్వితులై బలిమిచ్చుసంతోషమేమన, కాలమానస్థితుల విచారించి, మాకల్ల వనారులుచేయుబడు ఫసలు పునాస్, దబ్బీ, బాగాయిత్, వగైరా మొత్తం రకం పైన రు ౧౫౦ కి రు. ౧౪ జ పొప్పున మాఫీదయచేయించినారు. గనుక సర్వదామా యిజారదార్లగారికి సర్వశ్రేయము లొసంగుటకై దైవమును ప్రార్థించుచున్నారము.

ఇట్లు
రైతులు

అత్తకోడలి కలహము తీవ్రముగు దెబ్బలు

(స్వకీయ విలేఖరి) పమ్మి: ౨౩-౮-౪౩

పమ్మిగ్రామ వాస్తవ్యులగు కోయముత్తమ్మ చిన్నకోడలగు అచ్చమ్మ గృహమేకముగా నుండుటచే వీరిద్దరు నిత్యము కలహించుచుండెడివారు. పకనాడు సాయంత్రము ౫ గంటల సమయమున కలహించి వృద్ధురాలగు ముత్తమ్మను ప్రౌఢయగు అచ్చమ్మ ఆయువుపట్టున కాళ్లతో తన్నుటచేతను మరియు మోటగానిచ్చి నొక్కి కొట్టుటచేతను దెబ్బలు తగిలి స్పృహతప్పి పడిపోయినది. దెబ్బలుమాత్రము పయికి కనిపించలేదు. సమయమునకు రామసింగు వీటుకనిస్టేబిలు తటస్థించెను. తక్షణమే పోలీసుపటేలుగారు నాకొకు పోలీసు సార్జంటుగారికి రిపోర్టునిచ్చిరి. వారు ఆనాటిరాత్రి ౮-౩౦ గంటలకే వచ్చిరి. అప్పటికి దెబ్బలుతగిలి స్పృహతప్పి పడిపోయిన ముసలమ్మకు తెలివివచ్చెను. అతెంటనే సార్జంటుగారు ఆమెగారి స్టేటుమెంటు దీసుకొని వెంటనే తల్లంపాడు కోక్యాలి సబుయినస్పెక్టరుగారికి రిపోర్టుచేసిరి. తత్క్షణమేవారు విజయంచేసి ఇరుల పంచ్రరు స్టేటుమెంటు తీసుకొని కోడలగు అచ్చమ్మవిషయమై జమానతు ముచ్చిలుక దీసుకొని వెళ్లిరి.

సీతారామ కల్యాణోత్సవము

(ఒక విలేఖరి)

సరస్వతి భజనసంఘమువారు శ్రీసీతారామ కల్యాణమహోత్సవము మహావైభవముగా జరిపిరి. ఇదియుగాక యీదినము మహోత్సవం పంది దీనులకు అన్నదానము చేసిరి. రేపటి రోజున సనివారంరోజున హాజరునిచ్చిన సంఘ బాలబాలికలకు బహుమతులివ్వబడును. కుమారు రెండువందల రూపాయల వస్తువులు వీటిలో రా॥ గుండా బాలకిష్టయ్యాగారు రా॥ కొండావెంకయ్య బుక్కసెల్లర్సువారు బాలబాలికలకు కొన్ని పుస్తకములున్ను మిఠాయి పలకలు వస్తువ్వు బహుమతి యిచ్చెదరు. తదనంతరము సంఘము తరఫున ఫోటో తీయబడునట.

శ్రీసీతారామచంద్రకల్యాణ మహోత్సవము

(ఒక విలేఖరి) గోకినేపల్లి ౨౩-౮-౪౩

శ్రీరామ నవమినాడు మా గ్రామమున రామచంద్ర కల్యాణ మొనరింప పురమందలి ఔదార్యముగల పురజనులు కొందరు తమ శక్తికొలది చందాలనునాలుచేసి గ్రామమందు నూతనముగ దురుసు చేయబడిన హనుమందాలయమునగల టేను రేకుల క్రింద శ్రీ సీతారామ సహితమగు పెద్దపటమొకటి పెట్టబడి పలురకముల మంగళవాద్యములతో యథావిధిగ కల్యాణమహోత్సవము ముగించినపిదప పురస్త్రీలు యావన్మంది మంగళహారతులు కర్పూర నారికేళ ఫలహారాదులు స్వామివారికి సమర్పించి తమతమ యుత్సాహమును తెలియజేసిరి. బ్రాహ్మణ వైశ్య క్షత్రియ శూద్రాది స్త్రీపురుషులచే ఆలయము నిండి పిక్కటిల్లుటచే శ్రీ భద్రాచల మహాక్షేత్రమున జరిగిన కల్యాణమహోత్సవమే జ్ఞప్తికి వచ్చినది. అప్పుడు కొంతసీతళ ముహాజా చేయించిరి. కల్యాణానంతరము జాతిభేదములులేక చేరువ గుమిగూడియున్న హరిజనులకు హరిజనోద్ధారకుడగు పండిత సి. హెచ్. వెంకటకోటయ్యా చౌదరిగారి యాజమాన్యము క్రింద సమత్వమున పానకొది ఫలహారములు వినియోగించిరి. తర్వాత సీతారామచంద్రపటమునకు పురజనులు హరినామకీర్తన మొనరించుచు వివిధములగు వాయిద్యములతోడను గీతాదినృత్య వినోదములతోడను చక్కగా నలంకరింపబడిన వీధులవెంట జవజాహుళ్యము పిక్కటిల్ల పూరేగింపు జయప్రదముగా సాగించిరి.

జటప్రోలు సంస్థానం వార్తలు

(ఒక విలేఖరి)

దొంగతనము

౧౩౪౩ ఫ॥ ఆర్దిబెహెష్టు తా॥ ౧౪ మరియు ౧౫ ల మధ్యరాత్రి జటప్రోలు గ్రామములోనుండు కాపుతులశమ్మ యింటిలో నెవరో చోరులు ప్రవేశించి; రు. ౭౦౦-౦-౦ ల విలుగల బంగారునగలు వగైరాసామానులు అపహరించినారనియు, పోలీసువారు తక్షీషు జరపుచున్నారనియు, యింతవరకు నేలాటి తచోరీ బయలుపడలేదనియు తెలియుచున్నది. పోలీసు పరిశోధనకు వ్యతిరేకముగా జటప్రోలునుంచి యొక ఆర్జీ అదాలతు జిల్లా సంస్థానం జటప్రోలుకు పంపబడినదని దానిపై త్వరగా విచారించుటకు ఆ ఆర్జీనకలును పంపి పోలీసుకు ఆజ్ఞాపించినారని తెలియుచున్నది.

హత్యలో! హత్యలు!!

నంబరు ౧.

తా॥ ౨౫ ఆర్ది—౪౩ సాయంత్రము వెల్టూరు శివారులో తుమ్మలచేను అనుస్థలమున మార్గమువెంట నొక గొంగ స్త్రీ జమ్మలమ్మ అనునామె వచ్చుచుండగా, ఆమెపైనుండు నగలకొరకొరకు యెవరో దుర్మార్గులు ఆమెను చంపినట్లు తెలియుచున్నది. దీనినిగూడ పోలీసువారు పరిశోధించుచున్నారు.

నంబరు ౨.

తా॥ ౨౬ ఆర్ది—౪౩ రాత్రి నాలుగుగంటల సమయమున ఆంబటిపల్లి అను గ్రామములో వడ్డెకొండవి కొమారుడగు చిన్న నరసిమ్మఅనువాడు తనభార్యతో గుడిశలో నిద్రించియుండగా నెవరో గుడిశలో ప్రవేశించి గొడ్డలితో గాయపరచి వెళ్లిరనియు మరురోజు అచిన్న నరసిమ్మ అనువాడు మరణించియున్నాడనియు పోలీసు పరిశోధన జరుగుచున్నదనియు తెలియుచున్నది.

వకీలుగారి హత్యాప్రయత్న విచారణ

అదాలతుజిల్లా సంస్థాన జటప్రోలులో శ్రీయుత, పండిత చక్రహరి వరదరాజు వకీలుగారి హత్యాప్రయత్నపుకేసు వాయిదాయుండినది. మధ్యాహ్నము ౧-౨ ఘంటలకు పోలీసు తరఫుమండి ప్రవేశపెట్టబడిన సహాయ పరిశోధకుడగు మహమ్మదుమహసేక్ జమాదారుగారి వాఙ్మూలము వ్రాయబడినది. వారి వాఙ్మూలమున సబ్‌కోర్టు యిన్స్పెక్టరుగారి ప్రశ్నలు ముగియగానే వాదియగు వకీలుగారు కోరికపై ప్రశ్నలు చేయుటకు కోర్టువారిచే నాజ్ఞ యొసంగబడినందున వకీలుగారు కొన్నిప్రశ్నలు వేసిరి. వాటి ప్రత్యుత్తరములవల్ల పోలీసువారి పరిశోధనయొక్క వైఖరి వివువారికి గోచరమగుచుండెను. ఈకేసు క్రమక్రమముగా మహాగంభీర వైఖరి నవలంబించుచున్నది. తుదకెట్లు పరిణమించునో భగవంతుడెరుగును.

ఆలంపూరు వార్తలు

(స్వకీయ విలేఖరి)

క్షామము

ఈతాలూకాలో యీసంవత్సరము చెప్పకుండగనే రావట్లుగనే క్షామదేవతవచ్చి పీఠము వేసియున్నది. వర్షములు కురిసినట్లే కురిసె. పంటలు పండినట్లే పండె. ఈసంవత్సరమున కు నోటికి చేతికి పర్వాలేదు అని అనుకున్నట్లే అనుకుంటే మొత్తముపై జమాఖర్చులు చూచుకొని సిలకు తేల్చి చూడగా క్షామదేవత పండ్లికిలించి ఎదుట నిలుచున్నది.

బుడ్డసునమ్ముకుంటే ముంచింది.

వేరుసెనగ బుడ్డపంటకు యీ తాలూకా పెట్టినదిపేరు. కాని యీసంవత్సరము అకాలవర్షములచేతను అలస్యవర్షము చేతను పంట కొద్దిదయ్యెను. దానికిని వేసుపురుగు రోగము క్రొత్తగా బయలుదేరినది. ఇన్నిగండములు తప్పి యేమో చేతికి వచ్చినదే చాలునను కుంటే ధర దినదినము మందగించిపోయినది. మొదలు రా ౧౬ అణాలు మణుమండినది, ఇప్పుడు ౫ అణాలు మణుమైనది. రబ్బీకిసునరకు ధర హెచ్చుతుంది అప్పుడమ్ముకొని కొదువకు పోత్తులు కుదువబెట్టి అవి చాలకుంటే తామే కుదువబడి ఎట్లో కిస్తు కట్టాముగదాయని తలచుకున్నవారి నిప్పుడీ బుడ్డ ముంచివేసినది.

గోధుమలకు కుంకుమ తెగులు తగిలి పుచ్చిపోయినను చోటనూ మెండుకూడ కాలేదు. పొగాకుకు మల్లెరోగము తగిలినది. ధర అడుగువారేలేరు.

రెంటికితప్పిన రేవడు

ఇది యిట్లుండగా మా తాలూకా అటుకోశ యిటుగాక రెంటికితప్పిన రేవయియున్నది. జనులుయావత్తు భాషయా తెనుగు తాలూకా చేరినదా మరాట్వాడాలో, కష్టమీ జిల్లాయగు రాయచూరుతో దీనిని తగిలించిపెట్టినారు. ఈ సంవత్సరము తెలంగాణాలో యెక్కువ పన్నులమాఫీ సర్కారువారిచ్చినారు. మా తాలూకా మరట్వాడాలో చేరినందున అకోనసౌకర్యము మున్నయ్యనది. ఇదివరలోకూడ పత్రికద్వారా మా రైతులు తమతాలూకాను మహబూబునగరుతో చేర్చవలెనని కోరియుండిరి. అది అరణ్యరోదనమే!

మందినిముంచే కుక్కలగుంత

మా తాలూకాలో జల్లాపురమను గ్రామముకలదు. ఇది గద్వాలక సంస్థానము సివారులో నున్నది. ఈ గ్రామము తెలుపలనో పెద్ద మడుగువంటి గుంతకలదు, ఇదివరకాలములో గ్రామము మురికినీటిచే నిండినగతిగలాడును. కొన్నాళ్లకు మనిషిలోతు బురదపైన మాలోతునున్నుండును. గతసంవత్సరము ఆగ్రామములోనుండు యొక పట్వారి మట్టమధ్యాహ్నము గుఱ్ఱము బండి తానెతోలుతూ ఆగుంత (దానికి కుక్కలగుంతయని గ్రామస్థులు నామకరణముచేసినారు) ప్రక్కనిదాటలోపోవుచుండగా గుఱ్ఱము నీటికొసించి తటాలున బండితో పట్వారికిష్టములేకున్నను నిర్బంధించినను పెడచెవిపెట్టి ఆతనితోసహా ఆ గుంతలో దిగబడెను. చెప్పలేరకు మునిగినది. పట్వారీ తన గుఱ్ఱము పోయిన యెట్లాయని తానుమరిగి దానికట్లు విప్పుదమని చూచెను. పట్వారీకూడ గొంతుకవరకు బురదలో నిలిచిపోయెను. గుఱ్ఱముమాత్రము యజమాని స్వార్థత్యాగమును పసందుచేసినదానివలె చెవులుష్ఫూరించి తక్కగుక్కమునిస్తు ప్రుప్పుకొని "నేంచేసెనే దేవలోకం." పట్వారీగారి పైనిస్తు, గొంతువరకుబురద. జుట్టుమాత్రము నీటిపై అటాడుచున్నది. కూతలు చావుకూతలు వేసినావున్నాడు. దగ్గరనే కల్లములో మాదిగవాండ్లు పనిచేయుచున్నారు. "ఒరే బ్యామ్మడు వ్యర్థము గాచస్తాడురా" అనిఒకడు ఎట్లారాముట్టుకోకుండా యీయన్ను బయటికి దేవ్వుహాయ మేమి అంటూతర్కించి తుదకు ప్రసన్నులై అయనను బయటికిలాగి రక్షించినారు.

ఈసంవత్సరమొక కూలివాడు దున్నపోతులబండిపై కూలీకొన్నల మూటలువేసికొని ఆదేదారిన పోవుచుండెను. దున్నపోతులకు బురదసిరు ప్రీకదా. నెమ్మదిగాబండితోసహా బురదలోపోయి పండుకున్నవి. కూలివానినిగించుట నీటిపైతేలినవి. ఆన్నిటిని బహుప్రయాసతో దేవుకున్నాడు. తాలూకా అధికారులీ గుంతచుట్టు కట్టకము కట్టించుట మంచిదని సూచన.

జిన్ను

ఈ కరవుకాలములో పిజల్లాపురము గ్రామము పెద్దరైతున్ను పట్వారీగుమాస్తా యున్ను అగు పుల్లారెడ్డిగారు ఈ గ్రామము సరిహద్దులో గద్వాల సివారులో నొక ప్రాతజిన్నుకొనివచ్చి స్థాపించినారు. జిన్నుకు భావియొకటి అధారముగా నున్నది. అది గ్రామజనులకు పానయోగ్యమైన దొక్కటే అయినను హరిజనులకు సెలవుదొరకినది. ఈ పుల్లారెడ్డిగారు చాల ప్రముఖులు. తాలూకాలో వీరికిగల పలుకుబడి యింకొకరికి లేదనవచ్చును. చాల ధనికులు.

కుతుబున్నిసా బేగంగారి జాగీరులలో 'అక్రమములు'

మాల్గుజారీ మహాకమాలో రైతుల మొఱ

గత సంచికలో కరీంనగరు జిల్లా అసఫ్‌నగరు తాలూకాలోని వస్లాపూరు, కల్వల, బంకూరు జాగీరు గ్రామముల రైతులు మాల్గుజారీ మహాకమాలో తమకు తమ జాగీర్దారుగారి వలన కలుగుచున్న కొన్ని కష్టముల నివేదించుచు వాటిని తీర్చవలసినదని దరఖాస్తు నొకదానిని సమర్పించియుండిరనియు. ఆదరఖాస్తు కరీంనగరం జిల్లా అవ్వల్ తాలూకాదారుగారికి పంపబడెననియు తెలుపబడియుండెను. ఇప్పుడా దరఖాస్తు పూర్తిగా పాఠకులకు తెలియుటకై క్రింద ప్రకటింపబడుచున్నది.

„కరీంనగరం జిల్లా ఆసఫ్‌నగర్ తాలూకా వస్లాపూరు, కల్వల, బంకూరు జాగీరు గ్రామముల రైతులు సవినయముగా సమర్పించుచున్న ఈదరఖాస్తులో క్రింది విషయములను తెల్పుచున్నారు:—

జాగీరునిచ్చుట యనగా అడుగబడిన భాగము వు. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారి రాజ్యమునుండి సంపూర్ణముగా వేరుచేయబడినదని గాని అజాగీరు రైతులకు ఖాల్సా యిలాకా వారిచే ననుభవింపబడు హక్కులు అధికారములు ఏవేవిగలవో అవియన్నియు లేకుండ చేయబడినవని గాని అర్థముగాదు. మఱియు ఇప్పుడు సంస్థానము యొక్క సరిహద్దులలో అమలు నందుండు అన్ని చట్టములు, ఫర్మానులు జాగీరు యిలాకాలలో అమలులో లేవని గాని, జాగీరు రైతులు సంపూర్ణముగా జాగీర్దారు దయను కనిపెట్టుకొని యుండవలసినదని గాని, జాగీర్దారుడు చట్టమును, న్యాయమును, క్రమవిధిని లెక్కచేయక జాగీరు రైతులయెడ తనకిష్టమైన విధమున ప్రవర్తింపవచ్చునని గాని అర్థము కాదు.

ఇప్పుడమలులోనున్న ఫర్మానులవల్లను చట్టములవల్లను జాగీరు రైతులకు ప్రసాదింపబడిన హక్కులను అధికారములను వారనుభవింపగల్గునట్లు చేయుచు, ఈషరతువలలోబడి, ఆ జాగీరులో వసూలగు భూమిశిస్తును జాగీర్దారుని అనుభవింపనిచ్చుటయే—జాగీరునిచ్చుటలో దయామయులైన ప్రభుత్వము వారి యుద్దేశ్యము. అయినను ఈక్రింద సంతకములను చేసిన మేము అనగా ఈ జాగీరు రైతులైనను ఖాల్సాయిలాకా రైతులనుభవించు హక్కులను అధికారములను అనుభవింపనీయబడకుండుట గాంచుచున్నాము. ఇప్పుడు సంస్థానములో అమలులోనున్న చట్టములును నిబంధనలును ఈజాగీరులో సరిగా పాటింపబడకుండుటవలన మేము రోజురోజుకు నశించుచున్నాము. ఉదాహరణార్థము మేము పైజెప్పిన గ్రామముల జాగీర్దారగు కుతుబున్నిసా బేగంసాహెబాగారు పెట్టుబాధలను ఈక్రింద వివరించుచున్నాము. ప్రభుత్వము వారు వీటివిషయమున శ్రద్ధతో చర్య గైకొనవలసియున్నది:—

(౧) పంట ఖరీఫు రబ్బీ పంటలపై రూపాయకు ౨ అణాల వంతునను ఆబీతాబీ పంటలపై రూపాయకు ౧ అణా వంతునను „పట్టీ" పేరుతో రైతులనుండి అక్రమవసూళ్లు చేయబడుచున్నవి. ఈవసూళ్లు ఖాల్సాయిలాకా రైతులనుండి ఎంతమాత్రము చేయబడుటలేదు.

(౨) ఖాల్సాయిలాకాలో రెండవ కోతపై పన్ను మొదటి కోతలో సగము. ఇందులో అన్యాయమేమాత్రములేదు. అయితే ఈజాగీరులో చట్టమునకును నిరాబులకును విరుద్ధముగా ప్రతికోతపైనను ఒకవిధమైన పూర్తి పన్ను వసూలు చేయబడుచున్నది. తాబిపైరులో మాత్రము నామకార్థము ఒకటి రెండు రూపాయలు తగ్గింపబడుచున్నది

(౩) నేతపన్ను, కోమటిపన్ను మొదలగువాటి పేరుతో అందరినుండియు „మొహతర్ఫాపన్ను" (వృత్తిపన్ను) వసూలు చేయబడుచున్నది. ఇది ప్రభుత్వము వారిచే సంపూర్ణముగా నిషేధింపబడినది.

(౪) ఖాల్సాయిలాకాలో రైతు లనుభవింపనిచ్చునట్టి మార్గములు ఈజాగీరులో వేలము వేయబడుచున్నది. ఇందువలన రైతులకు న్యాయముగా నుండవలసిన హక్కులు అధికారములలో ఒకటి తీసివేయబడినట్లైనది.

(౫) ఖాల్సాయిలాకాలో ప్రతిగ్రామములో నూటిలో ౧౦వవంతు పశువుల మేపుటకొఱకును, రైతుల ఉపయోగము కొఱకును వేఱుగా నుంచబడుచున్నది. అయితే ఈజాగీరులో ఒకగుంట భూమికూడ ఇందుకై వేఱుగా నుంచబడుటలేదు. అందువలన—పశువుల మేత రైతుల యితరావసరములు వీటి మాటటుంచి—వ్యవసాయ పశువులు వుండుటకు చోటు ఏమాత్రమైనను లేదు.

(౬) జాగీరుభూములు బందోబస్తు చేయబడుటలేదు. రైతులు ఈవిషయమునుగూర్చి విచారించకూడదని కోపముతో అభ్యర్థనలు మారేర్పరింపవలెనని వారికి చెప్పబడుచుండును. ఈఖర్చులు వేలకొలది రూపాయలవరకు అగుచుండును.

(౭) భూములు జాగీర్దారుయొక్క కోరికననుసరించి వివిధవిస్తీర్ణములుగల అనేక చెంబుల్నగా భాగింపబడును. భారమైనను విధింపబడిన పన్ను చెల్లింపబడనిచో భూములుగలవారు ఆభూములను వదలుకొనవలెనని ఆజ్ఞాపింపబడుదురు. వ్యవసాయకులు తమభూముల నెట్లు వదలుకొందురు?

(౮) భూములపై పన్ను విధించుటలోను నిరంకుశాధికారమే. బందోబస్తు నిబంధనలుగాని భూమ్యాదాయపు చట్టముగాని పాటింపబడవు.

(౯) అధికారులును వారిపరివారమును గ్రామములకు దౌరావచ్చినప్పుడు వారి భోజనవసతుల ఖర్చులన్నియు రైతులే భరింపవలసియుండును. ఈవిధముగా వారు సంవత్సరములో రెండుమూడుపర్యాయములు దౌరావత్తురు. పోలీసు అమీనుపోలీసుజవానులు ప్రతిరోజును గ్రామములకు దౌరావత్తురు. వారివలన అగుఖర్చులన్నియు రైతులచేతనే భరింపబడవలెను.

(౧౦) దౌరావచ్చినప్పుడు ఇతరవస్తువులనుగూడ సప్లైచేయవలెను. ఉదాహరణార్థము బండ్లు, ఎద్దులు, చాకళ్లు, మంగళ్లు, మొదలగుసప్లైలు. వీటిని సప్లైచేసినందుకు ప్రతిఫలమీయబడదు. ప్రతిఫలము నడిగినచో పైబడి దెబ్బలు కొట్టుదురు.

(౧౧) మట్టిపాత్రలు, కంబళ్లు, కోళ్లు తెప్పించుకొనబడునుగాని వాటి విల చెల్లింపబడదు.

(౧౨) పశువులమేత, గడ్డి, నూనె, రొట్టెలు ప్రతిగ్రామమునుండియు తెప్పించబడును. అయితే ఈవస్తువులను పేద రైతులు సొంతఖర్చుతోనే భరింపవలసియుందురు.

(౧౩) చట్టమునకును పద్ధతికి (పాలిసీకిని) ను విరుద్ధముగా నజరానాలు వసూలుచేయబడును.

(౧౪) పైరు ఎండిపోయినప్పుడు భూమిశిస్తు మాఫీకై దరఖాస్తులు సమర్పించుకొనబడినను వాటినిగూర్చి ఆలోచించరు. ఏచర్యను గైకొనరు. పైరు ఎండిపోయిన వినాశమును లెక్కపెట్టక పూర్తి శిస్తును వసూలుచేయుదురు.

(౧౫) రైతులీవిధముగా ౧౩౪౧ ఫసలీనుండి బాధింపబడుచున్నారు: ఇది అందరికిని తెలియును. సంస్థానములోని ఏలుబడిలో దయామయులగు ప్రభుత్వము వారు రూపాయలో రెండణాల లెక్కను నాల్గణాల లెక్కను మాఫీలనిచ్చియు, తకావి ఋణములనిచ్చియు రైతుల బాధను పోగొట్టుచున్నారు. ఇవేసౌకర్యములు ఇతర జాగీర్లలో కూడ ఒసంగబడినవి. అయితే ఈ జాగీరులో ౧౩౪౩ ఫ॥లోను ౧౩౪౪ ఫ. లోను భూమిశిస్తు, అందులో ఒక్క పైసకూడ మాఫీ ఈయబడక, వసూలు చేయబడినది, పలుమారులు సమర్పింపబడిన అసంఖ్యాకములైన యీ దరఖాస్తుల విషయమై శ్రద్ధ గైకొనబడనేలేదు. గత మూడు సంవత్సరములలో అన్నిచోట్లను సమానముగా పట్టిన ఆర్థికదుస్థితి రైతులను నాశనముచేసినది. వారు వారిసొమ్ములను, యింటిఆస్తిని, వ్యవసాయ పశువులతోకూడ భూమిశిస్తును చెల్లించుటకై పోగొట్టవలసివచ్చినది, ఈకష్టములవిషయమై అనుకొనే అనుకొనరు, మాఫీ ఎంతమాత్రమునులేక భూమిశిస్తు వసూలు చేయబడుచున్నది. అది చెల్లింపబడనిచో మాభూములు అస్తులు జప్తుచేయబడునని బెదరించెదరు.

(౧౬) భూమిశిస్తును కఠినముగా వసూలుచేయనందుకు పటేలుపట్వారీలకు బుద్ధివచ్చునట్లు కొంతకాలము ఉద్యోగమునుండి తొలగింతురు. పోలీసు అమీనునుండి పోలీసు జవానులనుండియు సాహాయ్యము పొంది జనులువారి హవాలలో నుంచబడుదురు. వారిని ఖైదుచేసెదమనియు బెదరించుచు బలాత్కారముగా ద్రవ్యము తీసికొందురు. రైతుల శోచనీయమైన స్థితిని సరకుగొననే సరకుగొనరు.

(౧౭) ఈ అక్రమకార్యములన్నియు చాలవట్లు వీటినన్నిటిని మించియుండునదేమనగా ఉద్యోగములనుండి తొలగింపబడినవారును తమ చెడునడవడినిగూర్చి అనేకపర్యాయములు విచారణ చేయబడినవారును ఈజాగీరులో అధికారులుగా నియమింపబడుచున్నారు. వారివిషయమున ఫౌజ్దారిచర్యలుగూడ జరిపింపబడియున్నవి. కొన్ని సమయములలో పనిలో అనుభవములేక ఇతర స్వలాభాపేక్షుల చేతులలో కీలుబొమ్మలవలె నుండువారు వినియోగింపబడుదురు. వారు రైతులనుపెట్టు బాధలు వర్ణనాతీతములు, దుస్సహములు, ఈ అధికారులను శిక్షించి వారిస్థలములలో సమర్థులగు యితరుల నెప్పుడో నియమించియుండవలసినది.

(౧౮) న్యాయవిచారణాధికారము జాగీరు అధికారుల చేతులలో నుండుటవలన రైతులను బెదరించి లొంగదీయుటకు సాధనమిచ్చినట్లైనది.

(౨౦) కుతుబున్నిసా బేగంసాహెబగారి వశములోనున్న జాగీర్లు దివానితో సంబంధము గల్గియున్నవి. కాబట్టి యీమధ్య జారీచేయబడిన ఫర్మానును ననుసరించి జాగీరుగ్రామముల రైతులకు ఖరీఫుపంటపై రూపాయకు ౧ అణాలవంతునను ఆబీపంటపై రూపాయకు ౪ అణాలవంతునను భూమిశిస్తులో మాఫీపొందుటకు హక్కుగలదు.

ఇన్నిమాటలేల! యీ జాగీరురైతులస్థితి ప్రభుత్వాధికారులు ఆదరముతో వినదగినది. ఇప్పటి పరిస్థితులట్లే యుండనిచ్చినచో ఫలితము చాల క్రూరముగా నుండగలదు! పయిజెప్పిన వాజ్మూలముల సత్యమును కరీంనగర్ జిల్లాలో ఆసఫ్‌నగర్ తహశీలు కార్యాలయమునుండి కనుగొనవచ్చును. యీక్రింద సంతకములనుచేసిన మేము ప్రభుత్వాధికారులు యీ అక్రమకృత్యములు జరుగకుండునట్లు దయతో చర్యగైకొని యీ జాగీరుగ్రామముల రైతులు సుఖముగాను, సంతృప్తితోను జీవనము గడుపునట్లు చేయుదురని ఆశించుచున్నాము

యీదయ చూపగలందులకు దరఖాస్తుదారులు, - విధిప్రకారము, ప్రార్థించుచున్నారు."

తా॥ ఆర్దిబెహష్టు ౧౩౪౩ ఫ వస్లాపూరు బెంకంపేట జాగీరు తప్పా ఎలిగందల జిల్లా కరీంనగర్	సంతకములు: బాలాల రామయ్య గాండ్ల రాజయ్య దారాజీ అళాలు పొద్దెడ్డి వెంకయ్య ఇంకను ఇతరజాగీరు రైతులు.

హిందూమహమ్మదీయుల గలభా

(విలేఖరి) హుజూరాబునగరు

ఈగ్రామము ఆత్రాఫుబల్దా జిల్లాయందలి సర్కిలు తాలూకాలో చేరినగ్రామము. ౧౦వ ఆర్దిబెహష్టు తేదిన సాయంకాలము ౪ గంటలప్పుడు శ్రీరామచంద్రుని సేవదీయబడెను. అదినమే అన్నదానము మొదలగునవి జేయుటడెను. ఎక్కడను యే ఆటంకములులేకుండ మహావీర కేరాలమునకు బోయి తిరిగి వచ్చుచుండగా కొందరు మహమ్మదీయులు నిర్హేతుకముగ పోకిరితనముతో లాఠీప్రహారముల సేవాజనముపై జరిపిరి. దీని వలన కొందరికి గాయములైనవి. ఇంతలో పోలీసు సహాయమందినది. దీనివలన చాలమేలు కలిగినది. లేనిచో రక్తప్రవాహము జరుగుచుండెడిదే!

అలంపూరు తాలూకాపై వ్యవసాయశాఖ నిరాదరణ

రాయచూరు జిల్లాలో జిరాయితీ మహారీ వున్న ది ని వినుచున్నాము. కాని ఆధికారులు తాలూకా అలంపూరుకు గాని, తాలూకాలో చేరిన గ్రామములకు గాని వ్యవసాయమునుగురించి తగుసలహా ఇచ్చుట చూడబడదు. తాలూకా అలంపూరులో కొన్ని గ్రామములు పొగాకు పంటకు, గోధుమపంటకు, జొన్నపంటకు ప్రాముఖ్యత వహించియున్నవి. పొగాకుపంటకు ౧౯౩ సం॥ లనుండి మళ్లీ తెగులు విశేషముగా వ్యాపించి పయిరుల చాల నష్టపడుచున్నది. ఈ సంవత్సరము కొత్త తెగుళ్లు రెండు అక్కడక్కడ సంభవించినవి. ఆ దేమన, పొగాకుఆకులు చిరిగిపోయి మచ్చలుపడి దగ్గరనున్న ఆకులకు వ్యాపించి కొన్ని దినముల లోనను పొలమునకు వ్యాపించును. ఒకటి కోతనముందు ... దినములు పొలము నుండుచుండుట ... పైన తెలుపబడిన సంభవించినందున ... పొగాకు పంటకు పై తెగుళ్లకొరకు ముఖ్యముగా పరిశోధన అవసరము. గోధుమపంటకు వరుసగా తెగులు లేక ఎర్రతెగులు తగిలి దిగుబడి నష్టమునకు రైతులు పాల్పడుచున్నారు. పై తెగులు గోధుమపంటను యేమాత్రమైన నాశనము గా కనుపించిన యెడల రెండుమూడు దినములలో చేనంతయు ... పైరును యెమాత్రము ఆరోగ్యముగా నష్టపడుచున్నది. దానినిగురించి తగినంత పరిశోధనజరుగవలసియున్నది ఇచ్చట యీసంవత్సరము కొన్ని పంటలుకూడ విశేషించి పురుగులవల్ల నష్టపడినవి. ఈ తాలూకాలో అక్కడక్కడ అనుకోకుండా కూడ వున్నవి. వాటికి ఒకవిధమైన పురుగుతగిలి నాశనము చేయుచున్నది. ఆ పురుగు అపరాల జొన్నచేలలో పుట్టి లక్షలకొలది ప్రారంభించి చాలావృక్షములలోనుండి చాలనుండి క్రమేణ తీసుకొనుచున్నవి. దీని విషయములో కర్నూలుజిల్లా జిరాయితీ సంఘము సలహా విచారించి ఆపురుగులను వాటిజిల్లాయొక్క వ్యవసాయ కళాశాలకు పరిశోధనకు పంపగా వారలు ౧౭౫ లేక ౧౨౦ రూపాయిలమందు వుపయోగించిన బాగుపడునని సలహానిస్తూ ... ఆటికాయలను ... ౧౭౫—౨౦ ... తాలూకా తెలంగాణా మరట్వాడి ... ఇచ్చట ఖరీఫ్, రబ్బీ, ... వ్యవసాయములకు పర్యాయముగా ... ఒక డిమాన్స్ట్రేటరును తెలుగు చక్కగావచ్చినవారిని యేర్పాటుచేసి రయితులకు తగుసలహాల నిప్పించి జిరాయితీ హృద్ధపరచగలరని మనవి.

ఇట్లు

ఒక రైతు

గోగ్రాసము

సోదర భూదవులారా!

పెట్టుభూములుగలవారు పలువిధములైన ... పంటగా బయలు కొన్నిపదముండిను గాన నే, పిండి, లేక ముడిపదార్థములు పెట్టవలసిన యవసరముగలుగును. వానికిను నాహారములో ఏపురముగను గొందరు సుఖప్రలబ్ధను గలుగుచుండిరని వింటిని. అది నైజమైయున్నది.

ధరణిని ... తల్లిపాలెంత ముఖ్యమో వానికినదియే అటులగాక, కంజెని ... ఆహారము ... ఎంతకాలము జీవింపగలదు!

లేగతేని స్నో సాధారణముగా పశువు ... కాన చచ్చిపోయిన లేగయొక్క చర్మము నట్టివేసుపటిచి, యందుగడ్డిని క్రొప్పించి, తల్లియొద్ద పెట్టెదరు ... పాపము సాధుజీవికి వారిచూ సహృత్యము ... స్వార్థపరులు ... నికృష్టకార్యములు చేయుచుందుగదా!

మాతమహిమ

గోగణముకు ... దేశము మహోపద్రవ ... గోమాతయే నిక్కమగుదేవత, యామెను పూజించినచో ఆయురారోగ్యము లను ప్రసాదింపగలదు.

పాలవిలువ

పాపులలోనుండు బుద్ధి పాలధికముగా ... పాలు శరీరమునకు ... పుష్టికరముననుమ ... ఆహారమునకు ... పొడుగుగా ... శరీరమునకు, బలము, వీర్యము హెచ్చగలదు.

... వేంకటసుబ్బయ్య చౌదరి.

గోలకొండపత్రిక సంపాదకులవారి దివ్యసముఖమునకు
మహాశయా!

అదిహిందు సోషల్ సర్వీసులీగు వారు పంచాయతి మహాసభయని ఒకటి యేర్పాటుచేసి నాకు ... పిలిచి చున్నారు. పూర్వము నాయొక్క పెద్దకుమారుని పెండ్లిసమయమున మమ్ములను బహిష్కారము చేసి పెండ్లియాపి నానాయవస్థలు పెట్టినారు. ... బహిష్కారము తొలగించి వివాహము ... ౭౦—౮౦ రూపాయలు ... ఇప్పుడు నాచిన్నకొడుకు పెండ్లిసమయములోకూడ, సంసారమునుగురించి ఒకల్పన యను నేరము నాపైమోపి పంచాయతిదర్బారని నాపేరట ఒక సమ్మను పంపినారు. సర్కారువారి అదాలతులో ఏదైన తగవు తీర్పవను యింతబాధ యుండదనుకొనెదను.

తాము యీదీనునిపై యనుగ్రహించి యీవిషయమును తమ పత్రికారాజమున వెల్లడిచేసి నాబోటి దీనులబాధ తొలగింతురుగాక యని ప్రార్థించుచున్నాను.

ఇట్లు విధేయుడు
తేకుమళ్ల హనుమయ్య

నోటీసు

శ్రీయుత సేవక దాసు గారికి —

మీరు నాకు 'బహిష్కరణ' అనే పేరుగల కాగితము రిజిస్టరు టపాద్వారా పంపి, ౧ ఏప్రిల్ ౧౯౩౮ తారీఖున ౧౨ గంటలకు మీవద్దకు సాక్షులతో వచ్చుటకై కోరియున్నారు. ఇంతేకాక ... సదర్ ... నా అకాగితములో ఉదహరించినారు.

పూర్వాత చూచినగా నాపయిన ఏదో నేరము మోపియున్నట్లు కనబడుచున్నది నామీద నేరము విచారించు అధికారము మీకు యెవ్వరు ప్రసాదించిరో తెలియదు. మీవద్ద వాజరు అగుటకు నాకు ఏ ... ములేదు. మీ ... కల్పించుటకు ఇయ్యవలెనో గోచరము అగుటలేదు. నేను ఏ ... తగవు పరిష్కారము ... మిమ్ములను కోరలేను. మీరు ... బహుమానముగా ... మీరు చెప్పి చేసినా అది చెల్లదు ... ఇట్టి ... కు నేను జవాబు యియ్యవలసినపని కూడ లేదు. అయినప్పటికి మీరు వ్రాసినాకాగితము ... కలిపి జవాబు యిచ్చియున్నాను. అంతేకాని మరేమీలేదు. కనుక నా ... మీరు స్వయముగా ... వ్యవహారము నడుపగూడదు.

ఇందుకు విరుద్ధముగా మీరు ... లో జరుగుచున్న శుభకార్యములకు ఆటంకముగాని భంగముగాని, అప్రతిష్ఠగాని కలిగించుటకు అవకాశమున్న అక్రమముగాను అధికారముగను, దురుద్దేశముతోను, శత్రుభావముతోను పనిచేసినవారుగా యెంచబడగలరు. అట్టివిషయములో నేను మీపై ప్రకారము ... తగినవిధముల కారవాయీలు జరుపవలసినవాడనగుదును. అందుకు మీరు బాధ్యులగుదురు. కనుక ముందుగానే మిమ్ములను హెచ్చరించుచున్నాను. తెలియగలరు.

సూ:— ... బహిష్కారము చేసినారని రహస్యముగా ఒకరితోనొకరు తెలుపుకొనుచున్నారట. ఆదిసత్యమైన నట్లయిన సేవకదాస్‌గారి వద్దేవారుకూడా జవాబుదారులుగా యుందురని తెలుపుటకుగాను పైవిషయము ముద్రింపనైనది.

ఇట్లు
తేకుమళ్ల హనుమయ్య

తగ్గింపు చందా

౧ ఖుర్దాదు ౧౩౪౫ ఫసలీ నుండి ౧౫ తీరు ౧౩౪౫ ఫ॥ వరకు, అనగా ఖుర్దాదు నెలలో, క్రొత్తగా చేరు చందాదారులకు సంవత్సరమునకు రు ౬-౦ లకే మా పత్రిక పంపెదము. మంచి సమయము. ఆలసించినచో తరువాత విచారించెదరు.

వ్యవస్థాపకుడు

వ్యాసకర్తలకు ప్రార్థన

రాబోవు తీరు నెలలో మా పత్రికయొక్క వసంతోత్సవము ప్రారంభమగును. వ్యాసకర్తల యొక్క అభిమానమును సమ్మెమేము గోల్కొండ పత్రిక యొక్క మొదటి సంచిక తో నూతన ప్రత్యేకమైన సంచికను ఒకదానిని అనుబంధముగా వేయ నుద్దేశించినాము. కాబట్టి ఇంతవరకును మాయెడ అభిమానము చూపించుచుండిన ఇతర వ్యాసకర్తలును సాంఘిక ఆర్థిక రాజకీయ పరిస్థితులకు సంబంధించిన తేక సాహిత్యసంబంధమైన తమ అమూల్య వ్యాసములను పద్యములను మాకు పంపి మాయుత్సాహమును ఫలింపచేయుదురుగాక. వ్యాసములు ౧౫ ఖుర్దాదులోగా పంపగోరుచున్నాము.

సంపాదకుడు

గోలకొండ పత్రిక

శ్రీ భావనామ సం॥ చైత్ర బ॥ ౬

గురువారము

జాగీరు ప్రజలగతి ఏమి?

ఇదివరలో రెండు మూడు మారులు జాగీరు ప్రజల కష్టములనుగూర్చి విమర్శచేసి, ప్రస్తుతార్థిక దుస్థితిలో హైదరాబాదులోనుండు జాగీరుదారుల సంఘమువారు జాగీరుదారులకు తమ తమ జాగీర్లలో రైతులు కట్టవలసిన భూమిశిస్తులలో తగినమాఫీలు నొసంగవలసినదని చేసిన ఉపదేశమును శ్లాఘించియుంటిమి. అయితే ఈ ఉపదేశము ఇంతవరకును ఆచరణలోనుంచని జాగీర్దారులు పలువురుండుటచేతను, సూర్యలో సంగబడిన జాగీర్లలో కొన్నిటిలో అధిక ప్రజల ఆర్థికస్థితి విపరీతముగా లేనందున జాగీరు ప్రజల కష్టములు అంతరించక ఎక్కువ ప్రాముఖ్యము వహించుటకు అవకాశము లేకపోయెను. ఈ సంవత్సరము భూమిశిస్తుల సమస్యతో ఒక్కదానితో జాగీరు ప్రజల పరిస్థితి అత్యంత ఘోరమైనదిగా పరిణమించుచున్నది. దీనినిబట్టి జూచిన మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారొక విధముగా జాగీరుప్రజలస్థితి చక్కబడుటకు మార్గము చూపినారని తలచెదము. మ. ఘ. వ. ప్రభుత్వమువారు తమఖాల్సా యిలాకాలో ఆబీ పంటపై రూపాయకు ౪ అణాలవంతునను ఖరీఫు పంటపై రూపాయకు ౨ అణాలవంతునను భూమిశిస్తులో మాఫీ యొసగబడినదని ఆజ్ఞనిచ్చుటయే జాగీరుప్రజల అతృప్తికి ప్రారంభము. ఈ అతృప్తితో వారికష్టములన్నియు ఖాల్సాప్రభుత్వము వారియొక్కయు ప్రజలయొక్కయు దృష్టులను మిం దెన్నడు ఆకర్షించనట్లు యిప్పుడు ఆకర్షించుటవలన ఈవిధముగా ఏర్పడిన అభిప్రాయబలము జాగీర్దారుల హృదయములందు నేడుగాకున్న రేపైన అనుకూల పరివర్తనము చేయగలదని ఆశించవచ్చును.

స్థలాంతరమున మేము కుత్బుల్లాపూర్ సాబేగం గారి జాగీరులలో రైతులు అనుభవించుచున్న "అక్రమము"లను, కష్టములనుగూర్చి భూ న్యాయదాయశాఖా మంత్రివర్యునికి సమర్పించు కొన్న మొఱనువేసియున్నాము. ఇందులో సంఘటన ౨౦ కష్టములు పేర్కొనబడినవి. అజ్ఞానులగు రైతులు నోటచెప్పుటకు సాధ్యముకాని ఇతర కష్టములేవైన యుండునో ఏమోకాని మనము ముఖ్యముగా గమనింపదగిన విషయమేమనగా విజ్ఞప్తిపత్రమందు పేర్కొనబడిన అంశములన్ని యు అర్థికములేగాని, ప్రొద్దుపోక కాశ్మీరము, కష్ట త్రయము మొదలగు కొన్ని సంస్థానములలో యిప్పటికిని చేయబడుచున్నటువంటి రాజకీయాందోళనవంటివి వనరగినవికావు. దీనివలన మొఱయొక్క అత్యావశ్యకత్వము స్థిరపడుచున్నది. ప్రస్తుత చర్చకు గురియగుచున్న జాగీరు అనేకములైన ఇతర జాగీరుల కుదాహరణమని మేము తలచెదము.

అయితే మఱి యీ మొఱల నెవరు ఆలకించునది? ప్రస్తుతపు మొఱ ధోరణిచూడగావారి జాగీర్దారులనుండి కష్టములు తీరు ఆశయేమియు కనబడదు. ఇంతయేల? అచటనే తీరునట్లున్నచో ఆ రైతులు ఉండేస్థితిలో నగరమునకు వచ్చుటకగు ఖర్చుసంతయుపెట్టుకొని నగరమునకు వచ్చియేయుండరు. మఱి ఖాల్సాప్రభుత్వమువారు ఆ రైతులకష్టములను దీర్చుటకు ఎంతవరకు చర్యగైకొనగలరు? పైన తెలు పలుకుబడిని, న్యాయాభిప్రాయ బలమును ఉపయోగించి జాగీర్దారుల హృదయములలో అనుకూలమైన మార్పుకలిగించవచ్చును. మ. ఘ. వ. ప్రభుత్వమువారు నిజముగా శ్రద్ధగైకొనుచో చాలవరకు మేలుకలుగ [illegible] ఆయాశ. ఈయాశతో ప్రస్తుతచర్చ [illegible] జాగీరులలోని ప్రజలవలెనే తమజాగీర్దారులవలనతీరని దుర్భరకష్టముల ననుభవించు యితరజాగీర్ల ప్రజలును తమకష్టముల నివారణకై మ. ఘ. వ. ప్రభుత్వమువారిని ఆశ్రయించవచ్చును.

కాని వెలుపలినుండి తమయింటి యజమానిపై ఒత్తిడి గల్గించుటకంటె లోపలినుండియే కార్యమును సాధించుటకు ఏదైనమార్గముండినబాగుండును. ప్రస్తుతపరిస్థితులలో అట్టిదేదియు లేదు. అయితే జాగీర్దారులసంఘము ఉదారభావముతో —ఉపేక్షవహించినచో జాగీరు ప్రజలకేగాక జాగీర్దారులకు నష్టముకలుగవచ్చునని గ్రహించి— స్వస్థలలో జాగీరుప్రజల ఆర్థికకష్టముల నివారణకు సరియైనమార్గములను జాగీర్దారులందరచే అమలు పరుపజేయగల్గినచో ప్రభుత్వము యొక్క ఒత్తిడి లేకయే సుఖమొక్కువ, జాగీర్దారుల సంఘముయొక్క ప్రథమకర్తవ్యము జాగీరులన్నింటిలోను మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారి ఖాల్సాప్రాంతమందు భూమిశిస్తులందు ఏయేమాఫీ యొసంగబడినదో అంత మాఫీ యొసంగబడునట్లుచేయవలెను. ఈమాఫీ అన్ని జాగీర్లలోను సమానముగా వర్తించునట్లు చేయవలెను. అంత మాత్రమైనను దయచేయబడినచో జాగీరుప్రజలకు జీవితముపైననే విసుగుజనింపవచ్చును.

గ్రంథ విమర్శన

మంచి ఆరోగ్యమునకు నిదానము
(The Real Secret of Good Health)

మేము మెసర్స్ క్యాప్తోఫిక్ మాన్యు ఫ్యాక్చరింగు కంపెని (ఇండియా) నుండి "ది రియల్ సీక్రెట్ ఆఫ్ గుడ్ హెల్త్" (మంచి ఆరోగ్యమునకు నిదానము) అను పేరుగల చిన్న పుస్తకమును అందుకొన్నారము. ఇదికేబులో నిముదకరి ౨౦ పుటలు గల్గియున్నది. అచ్చుపేపరు అట్ట మంచివి గలవు.

ఆరోగ్యము, పౌరుషత్వము మొదలగునట్టి, సామాన్యముగా జనులకు ముఖ్యముగా విద్యార్థులకును ఉపయోగకరమైన విషయములకు స్వపుస్తకము ఆకరము. ఇంటిసామానుల పరిశుద్ధి చిట్కాలును, ప్రథమచికిత్స విధులును, విషములవిరుగుళ్లును, వివాహముల వివరములును, జ్ఞానసంబంధమగు పట్టికలును, యువకులకు సలహాలుమున్నగునవి యిందు గలవు.

విద్యార్థులకు సాధ్యముగా భూగోళసంబంధమైన భాగము చాల అధికమైనదిగా ఉన్నది. ఇందులో [illegible] జనసంఖ్యను, ముఖ్యస్థలములు [illegible]

ఈచిన్న పుస్తకమును [illegible] మెసర్స్ క్యాప్తోఫిక్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని (ఇండియా) బంకల్ రోడ్డు, పోస్టు బాక్సు [illegible] వారికి [illegible] అడిగినవారికి ఉచితముగా పంపెదరు.

స్థానిక వార్తలు

వ్యభిచారగృహములో జూదము

నగరి పోలీసులయొక్క ఒక సబ్ యిన్స్పెక్టరు ఉస్మాన్ షాహిలోని ఒక వ్యభిచారగృహమును అకస్మికముగా ముట్టడించెను. ఆప్పుడు చాలమంది ఆహోరాత్రంబులు జూదమాడుచుండిరి! చాలమందిని అరెస్టుచేయబడిరి. కొందరు తప్పించుకొనిపోయిరి. విచారణ జరుగుచున్నది.

ఒకయువతి తన్ను కాల్చుకొనుట

ఉస్మాన్ షాహిలో నివసించుచున్న అమీనా బీబీ అను సల్మాను స్త్రీ తరచు తనభర్తతో జగడములాడుచుండుటచే ఆమె తల్లిదండ్రులు ఆమె తనను బాగుచేసుకొనుమని చెప్పిరి. దీనిచే ఆమె ఎంతగానో కోపించి ఆర్ధరాత్రము ఒకగదిలోనికి వెళ్లి తలుపువేసుకొని తన గుడ్డలపయి కిరసనాయిలు పోసుకొని విష్పంటించుకొనెను. మంటలు ఎక్కువగుటచే బాధను తాళజాలక ఆమె అరవగా అయింటిలోనుండు ఆమెయొక్క బంధువులు తలుపులగొట్టివచ్చిరి కాని అప్పటికే తీవ్రముగా కాలియుండెను! ఆమెను దవాఖానకు కొనిపోబడునప్పటికే మరణించెను.

అంటువ్యాధుల తగ్గించుటకై రూ ౧౨౦౦౦ లు నైజామువారి విరాళము

హైదరాబాదులో అంటువ్యాధులు మిక్కిలి ప్రబలముగనుండుటచే వని తగ్గిపోవునిమిత్తము తగిన ఏర్పాట్లు చేయువారికి ౧౨౦౦౦ రూపాయిల నిచ్చెదనని నైజాముగారు సెలవిచ్చిరి.

మొదట మోటరుదెబ్బ, పిమ్మట బండిదెబ్బ

[illegible] ఆయన కడు సికింద్రాబాదు స్టేషనునుండి క్లాక్ టవర్ వైపుపోవుచుండగా ఎదురుగా వచ్చుచున్న మోటరుకారొకటి ప్రాతబాలికా పాఠశాలకగ్గర ఆతనికి తగిలెను. ఆతడు క్రిందబడెనుకాని కొద్దిమాత్రము నిలవకుండా పోలీసుజవాను విజిల్ వేయుచున్నను పరుగెత్తిపోవుచునేయుండెను, ఇంతలో మోటారు వెంటన్పోవుచున్న ఎద్దులబండి యొకటి అదెబ్బతిగిలినవానిని యొకొదమెను. అనుమతముదా పోలీసులు కొందరు ఆమార్గమున పోవుట కనిపించెను. అసార్జెంటు వెంటనే టాక్సీలో మోటారు డ్రైవరు వెంటబోయి అతనిని పట్టుకొని పోలీసు హవాలాచేసెను. పోలీసువారు దర్యాప్తు చేయుచున్నారు.

రాష్ట్రీయ అగ్గిపుల్లలపై పన్ను

ఈసంస్థానములోపల నుండు అగ్గిపుల్లల యంత్రాలయములలో తయారుచేయబడు అగ్గిపుల్ల లన్నిటిపైనను గ్రోసు (౧౪౪)౧కి రూ ౨-౪-౦ల వంతున పన్ను వసూలుచేయుటకు స. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు తీర్మానించినారు. ఏతేది నుండి యీపన్ను వసూలు చేయబడునది క్రమముగ తెలియజేయబడును.

సైకిళ్ల దొంగ

హైదరాబాదు రైల్వే పోలీసులు షేక్ ఉమర్ అనువ్యక్తిని అరెస్టుచేసెను. ఇతడు జరిగిన రెండేండ్లలో పెక్కు సైకిళ్లను దొంగిలించి వాటిని [illegible] చేయుచుండెను [illegible] అతనినుండి ౫ సైకిళ్లు [illegible] బట్టు తెలియుచున్నది.

ఒకనేరము ఇంకొకటి బైటపడుట

సికింద్రాబాదు బోగ్గా పోలీసులు గత గురువారమునాడు సరసింహులు అను ౧౮ వింశ సంవత్సరముల వయసుగలవానిని మోటరుసైకిలు దొంగిలించిన నేరముపై అరెస్టుచేసిరి. [illegible] బజారులో [illegible] దొంగిలించెను. పోలీసులు విచారణ చేయునప్పుడు నరసింహులు ఇదివరకు కొన్ని నేరములు చేసియుండెనని [illegible] జనవరినెలలో [illegible] దొంగిలించినవనియు తెలిసినది. దొంగిలించబడిన వస్తువులను ఇతడు సికింద్రాబాదులో ఒక ముసల్మానునికి అమ్మినట్లు. [illegible] ఇంక సంపరిశోధన జరుగుచున్నది.

బావిలోపడి మరణించుట

[illegible] తేది ఆదివారమునాడు సుమారు ౧౨ సంవత్సరముల బాలుడు బావిలో స్నానముచేసి బైటికివచ్చిన తర్వాత బుచ్చిగాడు [illegible]. అప్పుడు గౌసుద్దీన్ అనువాడు బావిలో ఒక రాయివేసెను. ఆదెబ్బకు సిరుపెగిరి బుచ్చిగానికి [illegible] బుచ్చిగానికి కోపము వచ్చి ఎవరో రాయిని వేసిరని అరిచెను, మల్లయ్య అను [illegible] బాలుడు ౧౧ యేండ్లవాడు గౌసుద్దీనును [illegible] గౌసుద్దీనుకు కోపమువచ్చి మల్లయ్యపైబడి పోరాడసాగెను. ఈపోరాటములో మల్లయ్య బావిగోడపైనుండి బావిలోపడి [illegible]. హైదరాబాదునగర పోలీసువారికి ఈవార్త తెలియగానే వారు పరుగెత్తుకొనివచ్చి బాలుని బైటికి దీసిరి. గౌసుద్దీనును పట్టుకొనిపోయిరి. [illegible]

సుల్తాన్ బజార్ మునిసిపల్ ఎన్నికలు

[illegible] బజారులు స. ఘ. వ. నిజాం ప్రభువుగారికి సుల్తానుబజారు అను పేరుతో హైదరాబాదు పురపాలకసంఘమున చేర్చబడుటవలన ఆభాగమునుండి హైదరాబాదు పురపాలక సంఘమునకు ఎన్నికలు జరుగవలసియున్నవి. ఇప్పుడు ఆర్. యస్. నాయుడుగారు ఎన్నికలకు పోటీచేయుచున్నారు. [illegible] ప్రబలమైన అవకాశ్యము [illegible] తెలియుచున్నది.

[illegible]

[illegible]

[illegible]

శ్రీ యువరాజాగారివెంట [illegible]

[illegible]

శ్రీయువరాజు [illegible] భార్యాసమేతముగా వెళ్లుచున్నారు. [illegible] రాజా [illegible] రావుగారు [illegible] యువరాజుగారి భార్యవెంట శ్రీరాణి [illegible] [illegible] శ్రీనిజాం ప్రభువు [illegible] వెళ్లుచున్నారు [illegible]

వేములవాడ సంస్థానము

దత్తత వ్యవహారము

అర్దిబెహష్తు ౨౦వ తేదినాడు హైదరాబాదు హైకోర్టులో వేములవాడ సంస్థానము దత్తత వ్యవహారమును గూర్చి ప్రథమ విచారణను ప్రారంభించిరి. [illegible] జి. కే. వెంకటనరసింహారావుగారి దత్తపుత్రుడగు వెంకటనారాయణ జగపతిరావు ప్రతివాదులకు [illegible] [illegible] వెంకట [illegible] రావుగారు వ్యవహరించుచుండిరి.

[illegible] నరసింహారావు, వర్ దేశాయి, సర్కార్ ఎలగందల గారు ౧౩౦౩ ఫసలీ ఇస్పండార్ ౨౦ వతారీఖున చనిపోయిరి. [illegible] వారిచెప్పినదేమనగా వెంకటనరసింహారావు ౧౩౦౩ ఫసలీ ఇస్పండార్ [illegible] తేదినాడు [illegible] వెంకటరామచంద్రబాబాయికి దత్తస్వీకారపు హక్కునిచ్చెను. [illegible] దత్తస్వీకారమునకు [illegible] సోదరపుత్రుని స్వీకరించుటకు [illegible] పశ్చాత్ వెంకటరామచంద్రబాబాయి [illegible] ౧౩౦౪ ఫసలీ [illegible] వెంకట జగపతిరావును [illegible] ౧౩౦౪ [illegible] దత్తస్వీకారము [illegible] వెంకట నరసింహారావుయొక్క [illegible] జగపతిరావుగారు [illegible].

[illegible] నరసింహారావు [illegible] వెంకట రామచంద్రబాబాయి [illegible] వెంకటరామచంద్రబాబాయియొక్క [illegible] జగపతిరావు [illegible] సంగీకరించనైతిరి.

వెంకటరామచంద్రబాబాయి [illegible] ఇస్పండార్ ౧౩౦౩ ఫసలీ [illegible] తెమ్ము కోనవలెను [illegible] వెంకటరామచంద్రబాబాయి [illegible] ఇస్పండార్ ౧౩౦౩ [illegible] ఖుర్దాదు ౧౩౦౪ [illegible] వాటిని తెప్పించుకొని [illegible] చూడవచ్చునని యు వారు అడిగెను.

ఉభయపక్షముల [illegible] ౧౩౫౪ ఫసలీ [illegible] తేదినాడు ప్రారంభింపబడెను. మొదట వెస్టను జడ్జిగారి కోర్టులో ప్రారంభము. కాని వెంకటరామచంద్రబాబాయి. హనుమంతరావుల తరపున వాదించిన [illegible] రెడ్డిగారు తర్వాత మొదట వెస్టను జడ్జిఅయినందువలన వ్యవహారము హైకోర్టునకు మార్చబడినది.

ఇప్పుడు వాదిత[illegible] రాజాబహాదర్ జి. కృష్ణమాచారియర్ గారు [illegible] [illegible] బాబ్లులాల్ అజీజ్ గారియొక్క సహాయముతో వాదించుచున్నారు. ప్రతివాదుల తరఫున [illegible] బహాదర్ యస్. [illegible] [illegible] హనుమారెడ్డిగారు, [illegible] [illegible] శ్రీనివాసాచారిగార్లు వాదించుచున్నారు.

హనుమజ్జయంతి

(మా విలేఖరి)

శిక్కదాబాదులో [illegible] బజారులో శ్రీఆంజనేయ యువజన సంఘమువారు హనుమజ్జయంతి, జరుపు సందర్భమున చైత్ర ౧౨-౯-౪౮ రోజున శ్రీయుత భక్త శిరోమణి రామగోపాల రాజుగారు, (లంకాదహనము) హరికథనరూపక మహాభక్తితో చెప్పుచున్న సమయమున, శ్రీ సరస్వతీసంఘమువారి నాయకత్వమున శ్రీ సరస్వతి సంఘమువారి నాయకత్వమున సభాపతులనుండి సి. బాలసుందరం సుమారు ౨౦౦మంది జనులుగల ఊరేగింపు జరిపిరి. [illegible] తెలియదు, [illegible] ౧౫ నిమిషములు కథ నిలుపవలసివచ్చెను తర్వాత కథ మహాభక్తితో జరిపిరి.

నైజాము రాష్ట్రీయ సుంకపుల ఆదాయం

౧౩౪౭ ఫసలీ ఆఖరా (౧౯౩౮ అక్టోబరు ౨౧ తేదీ అంతిమమైన సంవత్సరమునకు) నైజాము ప్రభుత్వమువారికి ఒక కోటి ౨౮లక్షల ౨౪వేల సుంకములవల్ల వసూలువచ్చెను. దేశంలో ఆర్థిక పరిస్థితులు మున్నుండు చక్కబడియుండుట ౧౩౪౮ లో ౩౧లక్షలవరకు వసూలుకాగలవని అంచనావేసిరి.

ఆకాలంలో సరకులధరలు తగ్గినవి. రవాణా అయ్యే సరకుల యొక్క విలువనుబట్టి సుంకములు కొన్నింటికి వసూలు చేయబడును. గనుక సరుకువిలువ తగ్గినందున సుంకములవసూలు కొంతవరకు ౧౩౪౮ ఫసలీలో తగ్గినది. మొత్తంగా ౧౦ లక్షల ౨౭వేలు తగ్గుదల కన్పించినది.

అదిన్నిగాక సుంకములరేట్లు తగ్గించుటవల్ల ౩౦ లక్షల ౪వేలు ఆదాయం తగ్గినది.

హైదరాబాదు
బజారు ధరలు

(కోవారపు లక్ష్మీనరసయ్య, ఉస్మాన్‌గంజ్)

4—4—1934

గోధుమలు —జెలాల్య మొదలు పల్లా1కి			12-12-0
,,	వరకు	,	13- 8-0
బియ్యము —దొడ్డువి		,,	10- 8-0
,, నానకరాంలు క్రొత్తవి మొ		,,	11- 8-0
	వరకు		12- 0-0
డిటో	పాతవి	,,	13- 8-0
,, క్రిచిసాంబారులు	క్రొత్తవి	,,	11-12-0
డిటో	పాతవి	,,	14-12-0
,, రామసాగరాలు	క్రొత్తవి	,,	10- 6-0
డిటో	పాతవి	,,	11-12-0
,, పిచోడీలు	మొదలు	,,	20- 0-0
డిటో	వరకు	,,	25- 0 0
కందులు	చిన్నవి	,,	8- 4-0
కందిపప్పు	పెద్దది	,,	12-12 0
	చిన్నది	,,	12- 0-0
పెసలు		,,	8- 4-0
పెసలపప్పు	మొదలు	,,	14- 4-0
నల్లపెసలు		,,	5- 8-0
మినుములు		,,	6-14-0
మినప పప్పు		,,	12- 4-0
ఉలవలు		,,	4- 4-0
జొన్నలు		,,	7- 8-0
శెనగలు		,,	11- 4-0
సెనగ పప్పు		,,	14- 4-0
పుప్పు		,,	11-12-0
తవుడు			3- 2-0
పత్తిగింజలు			6- 0-0
అలచందలు			7- 0-0
అనుములు			6- 0-0
ఒటానాలు			6- 8-0
బెల్లము			13- 8-0
ఎఱ్ఱ చక్కెర	మొదలు		13- 0-0
వేరుసెనగ గింజలు	చిన్నవి	,,	8- 4-0
పసుపు			13-12-0
మిరపకాయలు	మొదలు		42- 0-0
	వరకు		50- 0-0
చింతపండు	క్రొత్తది		6- 0 0
	పాతది	,,	7- 0-0
మెంతులు	మంచివి 16 సేర్లకు		1- 8-0
	చెడ్డవి	,,	1- 4-0
అల్లం	12 సేర్లకు		1- 0-2
వేరుశెనగనూనె	శే 12కి		2- 3-0
నెయ్యి		శే 40కి	35- 0-0
ఉల్లిగడ్డలు	మొ	శే 12కి	1- 4-0
	వరకు		1- 6 0
ఎండుగింజలు పల్లా1కి	మొదలు		4- 8-0
	వరకు		5- 0 0
మద్రాసు చక్కెర	దొడ్డది		1 - 7-0
డిటో	సన్నది		13- 3-0

హాలీ కల్దారు మారకము
(మ్యనేజర్ జి రఘునాథమల్ బ్యాంకు కోటు)

మారు కల్దారు రూపాయల కొనుగోలు ధర
హాలీ రూ ౧౧౮-౧౨-౦

మారు కల్దారు రూపాయల అమ్మకపు ధర
హాలీ రూ ౧౧౮-౧౪-౦

గాంధిమహాత్ముడు

గాంధిమహాత్ముడు బీహారురాష్ట్రమందు సంచారము చేయుచున్నాడు నష్టపడిన ప్రాంతముల నన్నిటినిచూచి నష్టమనుభవించినవారికి ఉత్సాహమును ధైర్యమును ఒసంగుచున్నారు

మార్చి ౧౧వ తేదినాడు వారు ముజఫర్పూరులో సౌవికరిలీఫ్ కమిటీ కార్యాలయమునకు పోయిచూచి అచటజరుగుచున్నపని ప్రశంసించిరి నష్టపడిన ప్రదేశముల నన్నింటిని గూడ చూచుకొనుచుపోయి పౌంతగృహమును భూకంపప్రదేశములో కొల్పోయి నివసిగృహములో గూడినతెల్లరు పిల్లగారిని దర్శించిరి వారితో ప్రభుత్వముచాయన ప్రణ్యాపతిభులును ఏకమత్యముతో పనిచేయు విషయమునగూర్చి పంచాపించిరి చాప్రనుండి బయలుదేరి మహాత్ముడు బీహారుక్యాంపుచేరిరు అక్కడ రిలీఫ్‌కమిటీ తరపున పనిచేయుచున్న వారిలోకాంగ్రెసువారు ఎక్కువమంది వారికిమహాత్ముడు ప్రభుత్వముతోడ్పడరాదను భావమును వదలివేసి భూకంపమువలన నానాటికిగూడపోవుచున్న స్థితిగల జనులను కాపాడుటయే ప్రధమకర్తవ్యముగా నెంచి, ప్రభుత్వమువారికి తోడ్పడవలయునని బోధించిరి. మధ్యాహ్నము ౧౧ గంటకు గాంధిగారు రైలుబండిలో ముజఫర్పూరు చేరుకొనిరి,

సుప్రసిద్ధ మగు అమెరికా దేశీయవర్తకుడు డబ్ల్యు టి గ్రాంటుగారు సౌవెప్పూరులో మార్చి ౧౧వ తేదినాడు మహాత్మునిదర్శించి రాజేంద్ర బాబుగారి భూకంపనిధికై ౧౦౦ డాలర్లు (అమెరికాదేశపు ప్రధానద్రవ్యము) సమర్పించిరి వీరు విఠల్ భాయ్ పటేలుగారు అమెరికాకుపోయి యుండిన ప్పుడు వారినిగౌరవించి సన్మానము చేసినవారు వారిప్పుడు ఇండియాలో వ్యాపారమునకు సంబంధించిన పనికై వచ్చిరి వారుతిరిగి అమెరికాదేశమునకు పోయినతరువాత బీహారు సహాయార్థము ప్రచారముజేసెదమని వాగ్దానము చేసినారు.

గాంధిమహాత్ముడు మార్చి ౧౨వ తేదినాడు సాయంకాలము ముజఫర్పూరుచేరి అచట బహిరంగసభకు పోయిరి. హరిజనులను సవర్ణులు తమతోపాటు ఆదరించుచుండవలెనని ఉపన్యసించిరి ఆనాడురాత్రి రాజేంద్రబాబు ఆశ్రమములో గడిపి మరునాడుదయమే మహాత్ముడు ముజఫర్పూరువదలి ప్రయాణమై రాంపూరులో బహిరంగసభలో నుపన్యసించి ధార్వబాబుకుపోయిరి ఇక్కడ భక్షక్వతివని లక్ష్మీదేవిలో కలియును భూకంపమువలన నదికట్ట తెగ్గుటచే సుమారు ౫౦ చదరపుమైళ్ల భాగము జలమయమైనది ఇక్కడ మహాత్ముడు బహిరంగసభలో నుపన్యసించుచు చేయుచోటు అదువంతవరకు ఎవరుగాని యూచన ప్రూనుకొనుట నిందన్యమనిరి మహాత్ముడు బెల్‌సందలో మధ్యాహ్నము విశ్రమించి చల్లబడినపిమ్మట పెమరుతో ఫ్రులో తమ దర్శనార్థమై వేచియున్న ప్రజలకొరకు మోటారులో బెల్లి ౫౦౦౦౦ మంది హాజరై యుండిన సభలో మహాత్ము డుపన్యసించెను

అద్భుతము!

బీహారులో నష్టపడిన ప్రాంతములంతే మహాత్ముడు సంచారము చేయుచున్నాడు ఆపారనష్టములోమునిగి దిక్కుతోచకయుండు జనులమధ్యమున మహాత్ముని దర్శనమువలన కలుగుచున్న ఉత్సాహమును నిజముగా ఒకదివ్యాద్భుత మనవలసియున్నది మహాత్ము డెక్కడెక్కడ సంచరించుచున్నాడో చ్చుటచ్చుటనంతయు జనులు వేలకొలదిమంది వారిదర్శనముకై ఆసేచియుండి వారిధర్మవచనములతో తమయాత్మలను పవిత్రము చేసికొని నూతనోత్సాహముతో మరలిపోవుచున్నారు మహాత్ముడుపన్యసించిన గోట్లలో బీహారుభూకంపము అస్పృశ్యతపాటించుటయను గాంధియునకు ఫలమని వారుపన్యసించనిచోకే తేము రవీంద్రనాథఠాకూరుగారు మరికొందరు ఈభావముమతముల మూఢవిశ్వాసముప్రోదికి తోడ్పడుచున్నదని వారు. కానిమహాత్ముడు తన ప్ర్వాపధ్యములో శాంతముగాను తత్వంచుకొన్నమ ఉద్దిష్టయను మారుటలేదని చెప్పును ఆక్షేపారము చేయుచున్నారు అసలుసత్యము పరమాత్మునికెరుక. అయితే మహాత్ముని భావమువలన బీహారు ప్రవర్ణగ్రామములో అస్పృశ్యతకు స్థానమిరాయకాదను భృధనిశ్చయము క్రమముగా ప్రబలుచున్నది

విపది ధైర్యం!

మహాత్ముడు హరిజననిధికి ఇంతవరకును దేశమంతటను దినములు చేసినపనములో కొంతభాగమునైనను బీహారులో నష్టపడినవారికి ఇతరులకుగాకున్నను హరిజనులకైనను—సహాయము చేయుటకై యివ్వవలయునని ఎంతో బాధించుకొనిన పలువురు సూచించినారు కానిమహాత్ముడు అకళంకధీరుడు ఇంతటి భూకంపము యొకటి గుండె చెదిరి ప్రజాభిప్రాయము ప్రోత్సాహమును పక్కనెట్టి తనధర్మమునుతోడినదానిని త్రోసిపైచుట కిష్టపడలేదు హరిజననిధికిని ప్రజలు చెల్లించిన సొమ్ములు ఆధనమును తామనుకొన్నరీతిగా ఉపయోగించుట మోసమని ఖండితముగా చెప్పిరి ఇట్టి మహానుభావులతో సంపద్విపత్తులయందు సమబుద్ధియైన మహాత్ముని గాంధిని దర్శించి కృతజ్ఞత సమర్పించిన బీహారుప్రజలు సంతోషము పొందుచుండుట చూడ మహాత్ముడు బీహారులో మరికొంతకాలముండిన బాగుండునని బీహారుప్రజల కనిపించక తప్పదని యూహించవచ్చును

మహాత్ముని భావి కార్యక్రమము

మహాత్ముడు బీహారులో వివిధస్థలములను నష్టపడినవాటిని చూచి పాట్నాకు చేరుకొందురు అచట ఏప్రిల్ ౫,౬ తేదులలో హరిజనసేవాసంఘము యొక్క సమావేశము న ఆధ్యక్షుడు బిర్లాగారితోను, ఏవి థక్కరు గారితోను ఆలోచనలు చేసెదరు అటుతర్వాత హరిజననిధి వసూలునకై అస్సాము రాష్ట్రములో సంచారార్థము ఏప్రిలు ౭వ తేదినాడు పాట్నానుండి బయలుదేరెదరు ౯వ తేదినాడు పూర్ణియానుండి బయలుదేరి ౧౦వ తేది గౌహతి చేరెదరు అస్సాంసంచారము ముగించుకొనినపిమ్మట ఏప్రిలు ౨౦ వ తేదినాటికి తిరిగి పాట్నాకు రాగలరని తెలియుచున్నది

ఆంధ్ర గ్రంథమండలి

మారీస్ పేట, తెనాలి.

స్థాపితము 1928

రాబోవుచున్నది వీతికాలఘువివరణసహిత శ్రీమదాంధ్ర మహాభారతము, శాంతిపర్వము క్రౌను సైజు, పూర్తి క్యాలికో, మూడు భాగములు

	భాగం॥ 1 కి		ఒకటే సాలూ
చందాదారులకు	0-11-0	...	2-0-0
యితరులకు	1-0-0	..	2-8-0
లైబ్రరీలకు	2-4-0	...	2-4-0

వి. పి. ఛార్జీలు ప్రత్యేకము.

వివరములకు —

కె ఎ. డి. ప్రసాదరావు బి. ఎ.
ప్రొప్రయిటరు

అత్యద్భుత కుష్ఠరోగనివారిణి (రిజిస్టర్డు)

REGISTERED TRADE MARK

గుణములేదని రుజువుచేయువారికి రు ౧౦౦౦ లు బహుమానము.

౨౦ వ శతాబ్దపుయొక్క కొత్తరింత ౧౧ రకముల కుష్ఠువ్యాధులు, ఖార్లి యేస్థితిలో ఎంతకాలమనుండి యున్నను గ్యారంటీగా బాగుచేయబడును మాచే సుమారు ౧౦౦౦ మందిరోగులు బాగుచేయబడినవారు సింగపూరు, మలేకా, బర్మా, బెంగాల్, ఉత్కళ మొదలగు దేశములనుండి రోగులు మాత్రిక ప్రకటనమునుచూచి పూర్తిగా బాగుపడుచున్నారు రాలేనివారు తమయింటివద్దనే పోష్టుద్వారా మందులను తెప్పించుకొని సేవించి ఆరోగ్యమును బడయు ... సవాయి, గనేరియా మొదలగు కుష్ఠవ్యాధులకు మాయొద్ద గ్యారంటీ ఔషధములున్నవి ఎంతకాలమునుండి జీర్ణించియున్న వ్యాధియైనను ౧౦ దినములలో మానును

రతివిజయం మాత్రలు —యీ మాత్రలు సేవించినంతనే వీర్యము ఘనీభవించి అతియుక్తి మదవతియైన భంగ మొనర్చు శక్తి గలుగును ... కేటలాగులు అన్నిభాషలలోను ఉచితము

పూర్తి వివరములకు:— రెడ్డి అండ్ కంపెనీ [రిజిస్టర్డు]

గోపాలపురంపోస్టు, వయా - కొత్తపేట, - తూర్పుగోదావరి

బరారు స్వతంత్రముగా నుండవలెను.

బరారు నిఖిలపక్ష మహాసభా నిర్ణయము

ఇండియా—నిజాంప్రభుత్వముల రాయబారముల నిరసనము

బరారు నిఖిలపక్ష మహాసభ మార్చి ౩౧ వ తేదినాడు [illegible] గారి అధ్యక్షతన జరిగెను. అనగారు తమ అధ్యక్షోపన్యాసములో బరారుప్రజలు తమ భూమిపై తమకు గల హక్కును భావిపరిపాలనా విధానము ఎట్లుండవలెనని నిర్ణయించుటకు తమకుగల హక్కును తమకే యుండవలెనని నొక్కిచెప్పుట అవసరమనిరి. ఇతర ప్రతినిధులు పలువురు ఉపన్యసించినపిమ్మట ఈ క్రింది తీర్మానములు చేయబడెను.

అందు మొదటిది బరారుప్రజల ప్రతినిధుల అభిప్రాయము కనుగొనకయే ఇండియాప్రభుత్వమువారును నిజాం ప్రభుత్వమువారును ఆ ప్రజలపై మంచిదో చెడుదో ఫలితము నీయగల ఒక ఏర్పాటును తమలోతాము చేసికొనియున్నారుగదా! ఆ ఏర్పాటును సభవారు నిరసించిరి. గుండ్రబల్ల మహాసభవారి ఎదుటను, జాయింటు సెలక్టు కమిటీయెదుటను తమ అభిప్రాయమును వెలిబుచ్చుటకు అవకాశమీయవలసినదని బరారుప్రజలు కోరగా అతిక్రూరముగా చూపబడిన ఉపేక్షాభావమున్ను బరారు ప్రజలను మీరు విశ్వసనీయులగు ప్రతినిధులద్వారా మీ అభిప్రాయములను తెలియజేయుటకు మీకు సంపూర్ణమైన హక్కు నిచ్చెదము అని నమ్మించి తద్విరుద్ధముగా వర్తించుటయు ఈ రెండువిధముల వర్తనలను నిరసించుచు తీర్మానములు చేయబడెను. ఒకపక్షముతో విచారించకయే చేయబడిన ఏర్పాటును బరారుప్రజలు తమను బంధించునట్టిదానినిగా ఆమోదించక తమహక్కులు ఆమోదింపబడునంతవరకు ఆందోళన సాగించవలయుననియు తీర్మానింపబడెను.

ఇంతవరకు అస్పష్టముగనున్న, రెండుమూడు అర్థముల గలదియునగు ప్రకటనవల్ల మరేదియు చేయబడలేదు. ఈ ప్రకటన యిప్పుడు బరారుకు శాసననిర్మాణ విషయమునను ఆ ప్రభుత్వాదాయ వ్యయములను సరిగా నిర్వహించునట్లు చూచు విషయమునను గల కొద్ది అధికారమును గూడ నాశనము చేయబడగలదని అర్థము చేయబడుచున్నది. మహాసభవారు ఇట్లు జరుగుచున్నందుకు ఆశ్చర్యమును దెల్పిరి. వైస్రాయిగారి ప్రకటనయందు చర్చకువచ్చు ముఖ్యాంశములను గూర్చి ఏమియు తెల్పబడకుండుట విచారకరమని మహాసభవారు దలచిరి.

బరారుయొక్క భావి రాజకీయ ఆర్థిక, వైజ్ఞానికాభివృద్ధికి తమ ప్రభుత్వముయొక్క ఆదాయ వ్యయముల విషయమున అధికారము చెలాయించుచుండుటయు, తమ శాసనములను తామే చేసికొనుటయు, ఫెడరల్ శాసనసభలకు రెండింటికి నేరుగా ప్రతినిధులను పంపుటయందును బరారు ప్రజలు స్వతంత్రులుగా నుండుట అవసరమని మహాసభవారు తీర్మానించిరి.

అధికారులు ఏవిధానమును అంగీకరించినారో దానియొక్క వివరములను తెలిసికొనుటకును పైనజెప్పిన హక్కులు బరారుకు సిద్ధించునట్లు చేయుటకు ఒక విధానమును తయారుచేయుటకును మహాసభవారు అనగారిలోను మరికొందరితోను గూడిన కమిటీ నొకదానిని నియమించిరి. ఈ ఉపసంఘమువారు ఆరువారములోపల బరారు నిఖిలపక్ష మహాసభవారికి నివేదికను సమర్పించవలయును.

స్వరాజ్యపక్ష పునరుద్ధరణము

కాంగ్రెసునాయకుల తీర్మానము

మహాత్ముని అభిప్రాయముకొఱకెదురుచూచుట

—(o)—

ఒకసారి జరుగునని ఒకసారి జరుగదని పరిపరివిధముల అనుకొనబడిన కాంగ్రెసునాయకుల సమావేశము జరుగనే జరిగినది. ఈ సమావేశమందు పాల్గొన్నవారిలో కలకత్తానుండి బి. సి. రాయ్‌గారును, మద్రాసునుండి సత్యమూర్తిగారును సంయుక్త రాష్ట్రములనుండి పండిత్ మాలవ్యా, చౌదరీ [illegible]ఉల్లా ఖానుగారును, ఢిల్లీనుండి డాక్టరు అన్సారి ఆసఫాలీ గారును బొంబాయినుండి కె. యఫ్. నారిమన్, మున్షీ భూలాభాయ్ దేశాయ్‌గారును ముఖ్యులు. ఇతరులును పలువురుగలరు. శ్రీమతి సరోజినీదేవి తామురాజాలనందుకు చింతను తెల్పుచు సభ జయప్రదముగా జరుగుగాక యని ఆశీర్వచనము నంపెను.

సభలో ఏమివిషయములు చర్చింపబడెనో, ఏమి నిర్ణయింపబడెనో స్వరాజ్యపక్షము పునరుద్ధరించి శాసనసభల ఎన్నికలలో పాల్గొనుటకు నిర్ణయించెదరో ఏమోనని పత్రికా విలేఖరులును పలువురు జనులును తహతహపడుచుండిరి. ఈ సమావేశమునకు మూలకారకులగు కాంగ్రెసు నాయకులందరు స్వరాజ్యపక్షమును పునరుద్ధరించి కాంగ్రెసువారు శాసనసభలలో పాల్గొనునట్లు చేయదలచుచున్నారని మొదటినుండియు పత్రికలూహించుచుండెను. కాని వారిసఖ డాక్టరు అన్సారి మొదలగు నాయకులు పలుమారులు ఈ ఊహలు నిరాధారములనియు కాంగ్రెసువారు ప్రస్తుతము శాసనసభలలో చేరదలచలేదనియు ఖండన ప్రకటనలు చేసిరి. కాని ప్రజల అంతరంగములో అనుమానములన్నియు శాంతింపనట్లగుపడ[illegible] రెండుమూడు రోజులుగాజరిగి ఏప్రిల్ ౧ వ తేదీ [illegible] కొన్ని గంటలకు సమావేశము ముగిసిన పిమ్మట సభవారు [illegible] ఆమోదించినతీర్మానములతో పత్రికలకు ప్రకటించిన[illegible] ప్రజల అనుమానములు నిరాధారములు [illegible]

[illegible] ముఖ్యాంశములను చర్చించి [illegible] అభిప్రాయము తెల్పిరి [illegible]

కాంగ్రెసువారు పూనాప్రకటన (మహాత్ముని ఉపవాసముపిమ్మట జరిగిన కాంగ్రెసునాయకుల సభకు ఫలితముగా కాంగ్రెసు అధ్యక్షుడగు అనెగారుజేసిన ప్రకటన అందులో శాసనోల్లంఘనము చేయుటకు ధైర్యముచాలనివారు ఖద్దరువ్యాప్తి మొదలగు నిర్మాణకార్యక్రమములో పాల్గొనవచ్చు(ననిగలదు) లోని సూచింపబడిన ప్రకారము అఖిలభారత స్వరాజ్యపక్షము ద్వారా నిర్మాణకార్యక్రమమునకు పూనుకొనుటకు వీలగునట్లు ఇంతవరకు పనిచేయుచున్న అఖిలభారత స్వరాజ్యసంఘమును పునరుద్ధరించవలెను.

(౨) ఈ క్రిందిసమస్యలను దృష్టిలోనుంచి వాటిపరిష్కారమునకై పక్షముయొక్క అభ్యర్థులు లెజిస్లేటివ్ అసెంబ్లీకి (భారతశాసనసభకు) ఎన్నుకొనబడునట్లు చేయువిషయమున ప్రభుత్వమువారు సవాలుచేసియున్నారు. ఆసవాలునకు పక్షము జవాబుచెప్పుట విధియని ప్రస్తుతము మహాసభవారి అభిప్రాయము. సమస్యలేవనగా — (క) వట్టి నిర్బంధమును కల్గించు శాసనములను రద్దుచేయించుటకై దేశీయులు ఆజ్ఞనిచ్చియున్నారు. అటువంటి ఆజ్ఞను కార్యరూపమునకు తెచ్చుటపరము (ఖ) "శ్వేతపత్రము"లోని సూచనలను తిరస్కరించి వాటిస్థానమున, గుండ్రబల్ల మహాసభలో గాంధిగారునటించిన పద్ధతిపయి యావద్దేశీయులేకముగ కోరినదానిని సాధించుట.

మహాసభవారి తీర్మానములను గాంధిగారికి వివరించెదరు. ప్రస్తుతసభకంటె పెద్దదగు కాంగ్రెసునాయకుల మహాసభలో చర్చించుటకుగాను ఒక కార్యక్రమమును ఆలోచించి నిర్ణయించుటకై అన్సారిగారితో కలిసిన ఒకచిన్నసంఘము నియమింపబడెను.

డాక్టర్ రాయ్‌గారును భూలాభాయ్ దేశాయ్‌గారును, డాక్టర్ అన్సారిగారును ఏప్రిల్ ౩ వ తేది పాట్నాకుపోయి స్వయముగా మహాత్ముని దర్శించివారికి నాయకుల అభిప్రాయమును వివరించెదరు.

బీహారు పునర్నిర్మాణము

బీహారు పునర్నిర్మాణ కేంద్ర సంఘము (బీహారు సెంట్రల్ రిలీఫ్ కమిటీ) వారు చేయవలసిన కార్యము నిర్ణయింపబడినది.

ఇండ్లుకట్టించుట పంటభూముల మరమ్మత్తు ఇటువంటి విషయములను రిలీఫ్ కమిటీవారు ప్రభుత్వమువారికి వదలివేసినారు. అయినను ఈ విషయములలో జరిగిన నష్టము ఏయేప్రాంతములలో ఎంతయున్నదో కనుగొని ఆయాప్రాంతములకు అవసరమగు సహాయము ప్రభుత్వమువారికి సిఫారసు చేయబడును. చెడినబావులను చెరువులను బాగుచేయించుట, క్రొత్త బావులను చెరువులను నిర్మించుట, ఆరోగ్యమును కాపాడు సౌకర్యములను రోగనివారణ సౌకర్యములను అందజేయుట వరదలు మరల రాకుండ ముందుగా తగుఏర్పాట్లను చేయుట ఈపనులకు ఎంతఖర్చుపట్టునో ఆలోచించి రిలీఫ్ కమిటీవారు పనులను ప్రారంభింతురు. [illegible] స్థితిలో నున్నవారికి గుడిసెలు కట్టుకొనుటకు సాయము చేయుటకు తినుటకు తిండికట్టుకొనుటకు గుడ్డ సప్లై చేయుటకును పశువులమేత సప్లైచేయుటకును అంగీకరింపబడినది. అయితే వృద్ధులకు వికలాంగులకు తప్పతక్కిన సకలాంగులకు చెడినబావులనుండి పూడికతీయుట క్రొత్తబావులను త్రవ్వుట మొదలుపనులను చేయుటయను పనులను విరామసమయములలో కల్పించి ఆపనులను చేసినందుకు ప్రతిఫలముగా బత్తెముల నొసంగెదరేగాని [illegible]. ఇంకను కొందరిని బీహారురాష్ట్రమందే [illegible] ప్రాంతములకుగాని అన్యరాష్ట్రములకుగాని సంస్థానములకుగాని పంపు విషయము గూడ కమిటీవారు ఆలోచించెదరు.

బావులు త్రవ్వించునపుడు సాధ్యమైనంతవరకు సవర్ణులును అవర్ణులు కలిసి ఒకచోటనే నీరు ఉపయోగించుకొనునటుల చూచెదరు. కాని అట్లు సాధ్యపడనిచోట్ల హరిజనులకు వేరుగా బావులను త్రవ్వించెదరు. హరిజనులకే ముందుగా బావులను త్రవ్వించవలయుననిగూడ పునర్నిర్మాణ కార్యక్రమ ప్రచారకులకు సలహాలీయబడినవి.

వైద్య సౌకర్యముల విషయమున ప్రథమచికిత్స [illegible] లగుపనులను నేర్చి వాలంటీర్లు తరిబీతు చేయబడెదరు. అంటువ్యాధులు సంభవించినపుడు రక్షణగా నుండుటకై మందులు సిద్ధముగా నుంచబడును. కార్యవివరములు ప్రభుత్వమువారి సలహా గైకొనబడి చేయబడును.

సెంట్రల్ రిలీఫ్ కమిటీవారు పునర్నిర్మాణ కార్యక్రమమందు కొన్ని యంశములను మాత్రమే గ్రహించి మిగత యంశములను ప్రభుత్వమువారికి వదలివేయుటకుగల కారణమును రాజేంద్రప్రసాద్‌గారు ఒక ప్రకటనలో స్పష్టముచేసినారు. మొదటికారణము ప్రజలవలన సెంట్రల్ రిలీఫ్ కమిటీ వారికి చేరవలసినది [illegible] రూపాయలుమాత్రమే గలదు. పట్టణపు నిర్మాణమునకు కోట్లకొలది ద్రవ్యము కావలసియుండును. కారణమేమనగా ప్రభుత్వమువారు నష్టముయొక్క వివరములను కోరుచున్నారు. నష్టమెంతయో తదనుసారముగా సహాయము చేయదలచియున్నారు. ఈనష్టవివరములను కనుగొనుపనికి సెంట్రల్ రిలీఫ్ కమిటీవారు పూనుకొందురు.

బీహారు పునర్నిర్మాణములో కలపసామగ్రి ఎక్కువగా వలసియున్నది. దానిని ఇతరరాష్ట్రములలోకంటె చౌకగా బీహారుకు సప్లైచేయుటకు కొన్ని మార్గములను సూచించుడు. ఆ విధముగా కావలసినసామగ్రిని సప్లయిచేయుటకు సాధ్యమగునా కాదా అని బీహారుగవర్నరుగారు భారతదేశమందు వివిధప్రాంతముల కలపవర్తకులను అడుగుచున్నారు.


పంటభూములలో ఇసుక యెంతయున్నది కనుగొని దానిని సులభముగా ఎత్తివేయుటకుమార్గములను వ్యవసాయకులకు దెల్పుటకై వ్యవసాయశాఖవారు ౨౦ స్కీములను తయారుచేసి గ్రామములకుబంపిరి. ఈలోగా ఎరువు విస్తారముగా వేసి ఇసుకయున్నను పంటవారేదని ప్రభుత్వమువారు ఎరువు ఎక్కువసప్లయి అగుటకు యత్నించుచున్నారు.

వసతిగృహముల విషయమున మాంఘీరులో ౧౫౦౦ మందికి ఎండ అగ్నిభయములేని యిండ్ల నేర్పాటుచేసిరి. మొత్తము రు ౧౫౦౦౦ [illegible] పంచబడెను.

నేపాలుబ్రిటిషు రాయబారములు

జార్జిచక్రవర్తికి నేపాలు రాజ్యబిరుదము

నేపాలు మహారాజాగారి పక్షమున జార్జిచక్రవర్తిగారికి బిరుదము నొసగుటకు మహారాజాగారి పెదకుమారుడును నేపాలు సర్వసేనానియునగు జనరలు బహదరు షంషేరు జంగు బహదరు రాణాగారును రాణాగారి అర్ధాంగినియును సపరివారముగా త్వరలోనే లండను పోయెదరు. అచట స్వయముగా సార్వభౌమునకు బిరుదము నొసగినపిమ్మట కొన్ని నెలలవరకును లండనులోనే యుండును. లండనులో నేపాళ రాయబారివర్గ మేర్పడును గాన దానికి రాజకుమారుడు మొదటి ప్రధానరాయబారిగా పనిచేయును.



ప్రధానోపాధ్యాయునిపై పిస్తోలు కాల్పు

[illegible]

తిరువాన్కూరులో ఒక బ్రాహ్మణుని బహిష్కారము

నిషేధము

[illegible]

జయపూరు మహారాజాగారు

[illegible]

కపుర్తల సంస్థానము

హిందువుల ఆందోళన శాంతించుట

[illegible]

[illegible]

[illegible]

మైసూరులో అగ్నిగుండము త్రొక్కుట

జిల్లా మేజస్ట్రేటు నిరోధమును తొలగించుట

మైసూరు మహారాజా గారి సమక్షమునందుండుట

[illegible]

[illegible]

(ఆంధ్రపత్రిక)

తిరువాన్కూరు మహారాజాగారు

ముఖ్యాధికారిగా నియమించుట

[illegible]

నేపాల్ ప్రధానామాత్యపదవి

సంకీర్ణయుద్ధము

[illegible]

వింతలు విశేషములు

భార్యలను అమ్ముట

[illegible]

౧ సంవత్సరము ఒక యువతి

[illegible]

భగవద్గీత గ్రంథము

[illegible]

చందాదారులకు లాభము

గోలకొండ పత్రికయందు [illegible] లాభము పొందుడు. [illegible]

[illegible] గోలకొండపత్రిక హైదరాబాదు, అని వ్రాయుడు.

REG. No. H. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.